రాయికల్: పట్టణంలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కోరుట్ల: పట్టణంలో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడంపై హర్షం
- పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

జగిత్యాల/కోరుట్ల/సారంగాపూర్/మేడిపల్లి/ మారుతీనగర్/ రాయికల్/ మెట్‌పల్లి రూరల్/ మల్లాపూర్/ కథలాపూర్/ ఇబ్రహీంపట్నం, ఆగస్టు 27: సుప్రీం కోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మంగళవారం బెయిల్ రావడంతో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎల్ రమణ ఇంట్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. అనంతరం స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల దామోదర్ రావు, ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, సమిండ్ల వాణీశ్రీనివాస్, అవారి శివకేసరి బాబు, మాజీ జడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్ రావు, నాయకులు అమీన్‌బాయి, నక్క గంగాధర్, కిశోర్, శీలం ప్రియాంక, ఆసీఫ్, రిజ్వాన్, దయాల మల్లారెడ్డి, తుమ్మ గంగాధర్, సన్నిహిత్ రావు, ప్రణయ్, ప్రతాప్, భగవాన్, భరత్, హరీశ్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్డులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, అంజయ్య, ఫహీమ్, సనవుద్దీన్, జాల వినోద్, అతిక్, చిత్తారి ఆనంద్, వాసిక్, నాగేశ్, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ నాయకులు సాగి సత్యం రావు, తేలు రాజు, అనంతుల గంగారెడ్డి, ఒడ్నాల జగన్, విజయ రంగారావు, బల్మూరి నారాయణ రావు, బైరి మల్లేశ్ యాదవ్, మెరుగు రాజేశం, చిక్రమ్ రవీందర్, గడ్డమీది రాంచంద్రం, నారపాక రవీందర్, బైరవేని శ్రీనివాస్, రాజశేఖర్, సంజీవ్, రాజు, ప్రభాకర్, బండారి వెంకటేశ్, సాతాల్ల రమేశ్, రవి, శ్రీను, ఫక్రుద్దీన్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు. భీమారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు చెక్కపెల్లి రఘు, మధుకర్‌రావు, రాజబోస్, వినోద్, మనోహర్‌రావు, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్‌వై నేత ఒజ్జెల శ్రీనివాస్, నాయకులు భీమనాతి సత్యనారాయణ, పుల్ల జగన్‌గౌడ్, రవి, జావిద్, మారుతి, గంగాధర్, శంకర్, ప్రణయ్, అర్జున్, చంద్రయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని అంగడి బజార్‌లో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్‌కుమార్, మండల, పట్టణ మహిళా అధ్యక్షులు స్పందన, ఉదయశ్రీ, మండల సమన్వయ సభ్యులు లావుడియా సురేందర్, బర్కం మల్లేశ్, దొంతి నాగరాజు, కొల్లూరి నాగరాజు, కంటే గంగారాం, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, కాంతారావు, మహేశ్ గౌడ్, కన్నాక మహేందర్, శ్రీరాముల సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, నాయకులు సోహైల్, బాబా, రాంచంద్రం, అభి, వంశీ, మోర వెంకటేశ్వర్లు, మందుల శ్రీను, చాంద్ పాషా, సుతారి తిరుపతి, వినోద్ పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో నిర్వహించిన సంబురాల్లో బీఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్‌గౌడ్, డాకూరి వెంకటేశ్, రాజేందర్, వెంకన్న, మహేశ్, పిడుగు గంగారెడ్డి పాల్గొన్నారు. కథలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు నాగం భూమయ్య, వర్ధినేని నాగేశ్వర్‌రావు, గుండారపు గంగాధర్, ఎండీ రఫీ, సోమ దేవేందర్‌రెడ్డి, ఆకుల నర్సయ్య, ఏజీబీ మహేందర్, రాజ్‌కుమార్, రాజేశ్, తిరుజానీ, మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో తెలంగాణ జాగృతి సీనియర్ నేత గణవేని మల్లేశ్‌యాదవ్, నాయకులు కుందేళ్ల నర్సయ్య, సార్ల జితేందర్‌రెడ్డి, సురకంటి తిరుపతిరెడ్డి, బొల్లారపు నరహరి, కలసాని రాజన్న, నరేశ్, ప్రవీణ్, రవీందర్, అర్వింద్, రమేశ్, సలీం, గంగారెడ్డి, శంకర్, మల్లయ్య, అర్జున్, తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం కొత్త బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ పవన్, సింగిల్ విండో మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాపన్న, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, వంశీ, నరేశ్, గణేశ్, రాజేందర్, సురేశ్, మల్లేశ్, ముత్తన్న, నల్ల ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో...

మల్లాపూర్: రేగుంటలో కార్యకర్తలకు స్వీట్లు తినిపిస్తున్న జాగృతి నేత మల్లేశ్‌యాదవ్

మారుతీనగర్: మెట్‌పల్లి పాతబస్టాండ్ వద్ద పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

మండపాల వద్ద డీజే పెట్టవద్దు

పెగడపల్లి, ఆగస్టు 27: గణపతి మండపాలతో పాటు వినాయక నిమజ్జన ర్యాలీలో డీజే పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవికిరణ్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన మండలంలోని డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, వచ్చే నెల 9 నుంచి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రోత్సవాలు శాంతి యుతంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీజే నిర్వాహకులు పిట్టల కరుణాకర్, రౌట్ల ప్రదీప్, ఇస్లా మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
CHANGE OF NAME
★I, ABDUL SHAMI, R/o. 3-65, Rudraram, Vemulavada, Rajanna Sircilla-505 402, in My Passport No. L4712785, My Father's Name is mentioned as MOHAMMED MAHABOOB ALI which is Changed to MAHABOOB ALI.
NT-334203
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మేడిపల్లి, ఆగస్టు 27: భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన జంగిలి స్వామికి రూ. 60 వేలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, లబ్ధిదారుకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి అందజేశారు. నాయకులు అజయ్, శ్రీనివాస్, సయ్యద్, అరుణ్‌కుమార్, మక్బూల్, జీవన్ రెడ్డి, కిరణ్, చాంద్, రాజేశం, గంగాధర్, మహేశ్, సామెల్ పాల్గొన్నారు.

పరామర్శ

రాగోజిపేటలో ఇస్మాయిల్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి, ఆగస్టు 27: భీమారం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి తీవ్ర జ్వరంతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరాడు. మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కాలుకు గాయమైన భీమారం మండల కేంద్రానికి చెందిన పల్లి అర్జున్, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెంకట్రావుపేటకు చెందిన కానుగంటి కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కాంతయ్య, స్పైన్ ఆపరేషన్ చేయించుకున్న కాటిపల్లి మల్లారెడ్డిని పరామర్శించారు. అలాగే, మేడిపల్లి, భీమారం మండలాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు సుధవేని భూమేశ్‌గౌడ్, అంగడి ఆనంద్ కుమార్, సురేశ్, లహరిక, మారు తిగౌడ్, రాజిరెడ్డి, గాజోజి చారి, నాయకులు అజిత్‌రావు, శ్రీనివాస్, రవీందర్‌రావు, ప్రభాకర్, రఫీ, నజీర్, మల్లారెడ్డి, అజయ్, శ్రీనివాస్ రావు, ఆదిరెడ్డి, రఘు, మధుకర్‌రావు, రాజబోస్, పూర్ణచందర్, వినోద్, మనోహర్‌రావు, నర్సయ్య, సాయికృష్ణ తదితరులున్నారు.

వినాయక నవరాత్రోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 27: వినాయక నవరాత్రోత్సవాలకు మున్సిపల్ పరిధిలో ఏర్పాట్లు చేసేందుకు రూ. 28.70 లక్షలు కేటాయిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మేనేజర్ సాగర్, టీపీవో శ్రీనివాస్, టీపీఎస్ ప్రవీణ్, ఇంజినీర్లు శరణ్ తేజ, అనిల్, జేఏవో గణేశ్, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్

కొడిమ్యాల, ఆగస్టు 27: అనారోగ్యం, ప్రమాదాల బారిన పడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తూ ఆదుకుంటున్నదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో 213 మంది లబ్ధిదారులకు మంగళవారం ఆయన రూ. 47 లక్షల 97 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమణి, ఎంపీడీవో స్వరూప, ఎంపీవో వాసవి, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజన్ సింగరావు, నాయకులు తదితరులున్నారు.

కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం సమావేశం

కోరుట్ల, ఆగస్టు 27: ప్రభుత్వ భూముల పరిరక్షణ హైడ్రాతోనే సాధ్యమని కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్ పేర్కొన్నారు. పట్టణంలోని సీ ప్రభాకర్ గ్రంథాలయ ఆవరణలో మంగళవారం కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. సమావేశంలో ఫోరం సభ్యులు రాచకొండ పెద్ద దేవయ్య, రాడం అశోక్, షాహేద్ మహ్మద్ షేక్, సుతారి రాములు, రాస భూమయ్య, రామిల్ల రాంబాబు, తిరుపతి నాయక్, ఇట్యాల రాజేందర్, నాగేశ్వరరెడ్డి, గణేశ్, బుచ్చిరెడ్డి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త యాప్ ద్వారా వివరాలు సేకరిస్తాం

కొడిమ్యాల, ఆగస్టు 27: రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించి కొత్త యాప్ ద్వారా అప్‌లోడ్ చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి వాణి తెలిపారు. మండలంలోని పూడూర్ గ్రామంలో మంగళవారం ఆమె మండల వ్యవసాయాధికారి జ్యోతితో కలిసి పత్తి, వరి పంటలను పరిశీలించారు. అంతకు ముందు గ్రామ రైతు వేదికలో శాస్త్రవేత్తలు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండగట్టులో అభివృద్ధి పనులకు భూమిపూజ

మల్యాల, ఆగస్టు 27: కొండగట్టు అంజన్న ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన భానుప్రకాశ్ సుప్రజ సేవా సంస్థ సహకారంతో చేపట్టే మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణ పనులకు బుధవారం కలెక్టర్ సత్యప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భూమిపూజ చేస్తారని ఆలయ ఈవో రామకృష్ణారావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావాలని కోరారు.

అధిక ధరలను నియంత్రించాలి

మల్యాల, ఆగస్టు 27: కొండగట్టు అంజనేయస్వామి సన్నిధానంలో టెండర్ ద్వారా దుకాణాలు పొందిన పలువురు వ్యాపారులు అధిక ధరకు సామగ్రి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈవో రామకృష్ణారావుకు మల్యాల మండల విశ్వహిందూ పరిషత్ నాయకులు వినతిపత్రం అందజేసారు. అలాగే, కొండపైకి వచ్చే వాహనాలకు పార్కింగ్ ఫీజు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు యాగండ్ల లక్ష్మీనారాయణ, గాజుల మల్లేశం, బుదారపు శంకర్, బొడిగె సురేశ్, గౌతంరాజు తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

మారుతీనగర్/మెట్‌పల్లి రూరల్/కోరుట్ల/సారంగాపూర్, ఆగస్టు 27: పట్టణంలోని కృష్ణా మందిరంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టగా సంకీర్తన భక్త మండలి ఆధ్వర్యంలో భజన చేశారు. అలాగే, చావిడి వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంకీర్తన భక్త మండలి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం చౌలమద్ది శివారులోని ఇస్కాన్ (హరేకృష్ణ) ఆలయంలో హరినామ సంకీర్తనలు, మహా అభిషేకం, మహా హారతి, ప్రవచనం, అన్నప్రసాద వితరణ చేశారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలో ఆకట్టుకున్నారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రావు, అధ్యాపకులు ఉన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు ఆలయాల్లో గోపాల కాలువలు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎంపీపీ కోల జమున-శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీలు మేడిపెల్లి మనోహర్‌రెడ్డి, పాత పద్మ-రమేశ్, మాజీ సర్పంచులు బొడ్డుపెల్లి రాజన్న, ఆకుల జమున, పల్లికొండ రమేశ్, సింగిల్ విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ ట్రస్ట్ ఫౌండర్ పొరండ్ల శంకరయ్య, ఆలయ సిబ్బంది రజినీకాంత్, శివ, ఆలయ కమిటీ సభ్యులు రాంచందర్ రెడ్డి, శ్రీనివాస్, కొలపాక రవి, పంగ కిష్టయ్య, రంగు శంకర్, మేసు ఏసుదాసు, జితేందర్ యాదవ్, మల్లేశం, లక్ష్మణ్, శంకర్, తిరుపతి, నవీన్‌రావు, మధుకుమార్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కోరుట్ల రూరల్, ఆగస్టు 27: పట్టణంలోని 30వ వార్డులో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ కోరుట్ల (కోటి నవదుర్గ) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వార్డు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోటి నవదుర్గ సభ్యులు పోతని శ్రీలత, పొలాస గీతారాణి, మంచాల రోజారమణి, ఆడెపు కమల, అల్లాడి శోభ, కుందారపు ప్రేమలత, కొత్త లొక్య, నాయకులు గుంటుక చంద్రప్రకాశ్, అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, మంచాల జగన్, శ్రీగద్దె నరేందర్, పొలాస నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, ఆగస్టు 27: కొండగట్టు అంజన్న ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువజాము నుంచే ఆలయ నూతన పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. కాగా, స్వామి వారిని జిల్లా అటవీశాఖాధికారి పద్మరావు దర్శించుకోగా ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు హరిహరనాథ్, సునీల్, చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ధర్మేందర్, ఏఎస్ఐ రమణారెడ్డి, స్థానాచార్యులు కఫీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేంద్రప్రసాద్, రఘు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

కోరుట్ల, ఆగస్టు 27: పట్టణంలోని అయ్యప్ప గుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అర్చన ఆధ్వర్యంలో మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ వైద్యాధికారి అనిల్, స్టాఫ్ నర్సు గంగాజమున, సూపర్‌వైజర్ మజీద్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రావణి, ఏఎన్ఎం శారద తదితరులున్నారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత

రాయికల్, ఆగస్టు 27: మూటపెల్లి ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థి గుండ స్వాతి మంగళవారం కంప్యూటర్ విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బెక్కం తిరుపతి, రమేశ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు గుండ స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ కమిటీ

రాయికల్, ఆగస్టు 27: బీఆర్ఎస్ పట్టణ కమిటీని మంగళవారం నియమించారు. ఇప్పటికే బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడిగా ఎలిగేటి అనిల్‌కుమార్‌ను నియమించగా, మిగితా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా వాసం రాజేందర్, తిరుణగరి రామచంద్రం, పటేల్ శివ, ప్రధాన కార్యదర్శిగా వల్లకొండ మహేశ్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా నేరేళ్ల వినోద్, లింగంపెల్లి సుభాష్, కోశాధికారిగా నీలి రమేశ్, అధికార ప్రతినిధిగా మోసిన్ బాబా, కార్యవర్గ సభ్యులుగా ఇంద్రాల లక్ష్మణ్, సింగని గంగాధర్, నజీర్, మరిపెల్లి సత్యనారాయణ, రఫిక్, ఎం రాజును నియమించినట్లు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మ్యాకాల కాంతారావు, తురగ శ్రీధర్, మారంపెల్లి సాయికుమార్, కన్నాక మహేందర్, శ్రీరాముల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్ఐకి సత్కారం

కోరుట్ల, ఆగస్టు 27: కోరుట్ల పట్టణ ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సంగమల్ల శ్రీకాంత్‌ను మంగళవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, మాల యువజన సంఘాల ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. ఇక్కడ నాయకులు బలిజ రాజ రెడ్డి, మోర్తాడు లక్ష్మీనారాయణ, బద్ది మురళి, గందం గంగాధర్, నన్నపనేని రాజు, ఉయ్యాల నర్సయ్య, శోభన్, కృష్ణప్రసాద్, తదితరులున్నారు.

వైద్య శిబిరం

కోరుట్ల, ఆగస్టు 27: పట్టణంలోని ఏస్కో నిగుట్ట కాలనీలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యురాలు రమ్య గ్రామస్తులకు వివిధ పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి-ప్రభాకర్, సూపర్‌వైజర్ ధనుంజయ్, భూషణ్, ఏఎన్ఎంలు నాగరాణి, బాలమణి, ఆశ కార్యకర్త నాగమణి, తదితరులున్నారు.

పరామర్శ

మేడిపల్లి, ఆగస్టు 27: భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పత్రి అశోక్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబసభ్యులను కాంగ్రెస్ నాయకులు ఏనుగు రమేశ్ రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. వారి వెంట నాయకులు శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, అజయ్, సయ్యద్, మక్బూల్, నరేశ్ తదితరులున్నారు.

పీడీకి అభినందన

కొడిమ్యాల, ఆగస్టు 27: కొడిమ్యాల హైస్కూల్ పీడీ రాజమల్లయ్య హైదరాబాద్‌లో ఈ నెల 25న నిర్వహించిన మారథాన్-24లో పాల్గొని అవార్డు సాధించారు. కాగా, రాజమల్లయ్యను మంగళవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందించారు.

పోలీసుల కళాజాత

మల్లాపూర్, ఆగస్టు 27: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎస్సీ ఆదేశాల మేరకు పోలీసు కళాకారులు, షీ టీం ఆధ్వర్యంలో మంగళవారం చట్టాలు, షీ టీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, షీ టీం సభ్యురాలు సౌజన్య, కానిస్టేబుళ్లు కమల్ నాయక్, రత్న సాగర్, నరేందర్, అధ్యాపకులు రాజేశం, శ్రీనివాస్, సంతోష్, రజిత, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం హర్షణీయం

రాజేశం గౌడ్

జగిత్యాల, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ ఇవ్వడం హర్షణీయమని మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ దొంగ చాటుగా దెబ్బతీయాలని ఎమ్మెల్సీ కవితను కేసులో ముద్దాయిని చేసి, ఆధారాలు లేకున్నా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని విమర్శించారు.

న్యాయం గెలిచింది

లోక బాపురెడ్డి

కథలాపూర్, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవిత విషయంలో న్యాయం గెలవడంతోనే బెయిల్ మంజూరైందని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కథలాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రాకుండా ఈడీ, సీబీఐ లాంటి సంస్థలు ఎన్ని ఒత్తిడిలు తెచ్చినా చట్ట ప్రకారం సుప్రీం కోర్టులో బెయిల్ రావడం హర్షణీయమన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

మేడిపల్లి, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావాలని పోరుమల్లలోని ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి-రాజరత్నాకర్‌రావు దంపతులు, నాయకులు మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు నారాయణగౌడ్, భూమారెడ్డి, తిరుపతిరెడ్డి, మధు, జలేందర్, మహ్మద్ అజీమ్, సాయికుమార్, రాజేందర్, వినయ్, శేఖర్, గంగన్న, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 27: పట్టణంలోని ఓ షాపింగ్ మాల్‌లో మహిళా చట్టాలు, మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణపై షీ టీం ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం ఏఎస్ఐ వలీ బేగ్ మాట్లాడుతూ, మహిళలకు ఏదైనా సమస్య వస్తే షీ టీం నంబరు 8712670783ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో షీ టీం మహిళా కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను ఒత్తి